జయజయ శంకర



హరహర శంకర

సంపుటి : 1 సంచిక : 5

శ్రీః

# కామకోటి వాణి

శ్రీ శుభకృత్ పుష్య మాసం - జనవరి 2023



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము

# శంకరాచార్యులవారి అద్వైతతత్త్వమే భారతదేశ సమైక్యతకు కారణం



యద్వక్త్ర మానస సరః ప్రతిలబ్ధ జన్మ
భాష్యారవింద మకరంద రసం పిబంతి ।
ప్రత్యాశమున్ముఖ వినీత వినేయ భృంగాః
తాన్ భాష్యవిత్తక గురూన్ ప్రణతోస్మి మూర్ధ్నా॥


శ్రుతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం ।
నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం ॥
సదాశివ సమారంభామ్ శంకరాచార్య మధ్యమాం ।
అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం ॥
గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥

ఈ రోజు ఇంత అద్భుతమైన, విశాలమైన ప్రాంగణంలో వేసవి కాలమైనా చోటు, మాటలు కూడా చల్లగా వున్నాయి. శంకర జయంతి ఉత్సవాన్ని గర్భోత్సవం, జననోత్సవం అని చెపుతారు. శంకర జయంతి వరకు చేసేది గర్భోత్సవం. భాగ్యనగరం నుండి వేదపండితులు కాశ్మీరు వెళ్ళి శంకరాచార్యహిల్‌లో స్వామికి అభిషేకం, అర్చన, పూజలు అన్నీ చేసి వచ్చినారు. అలా గర్భోత్సవాలు అక్కడక్కడ జరుగుతున్నాయి. 'వేదో నిత్యం అధీయతాం' వేదాన్ని కాపాడండి అని శంకరాచార్యులు చెప్పారు. వేదపరీక్షలు, ప్రమాణపత్రాలు ఇవ్వడం విస్తృతంగా అక్కడక్కడ మఠాలలో, ఆశ్రమాలలో మంచిగా చేస్తున్నారు. ఇక్కడ భాగ్యనగరంలో 170 మంది పరీక్షలు వ్రాస్తున్నారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేదం చదువుకున్న వాళ్ళు వున్నారు. క్రమపాఠి, ఘనపాఠీలు వున్నారు. ఇదివరకు ఘనపాఠీలు దొరకడం కొంచెం అరుదుగా వుండేది. సమీప కాలంలో అందరూ చేస్తున్న ప్రయత్నం వలన ముఖ్యంగా మన పెద్దస్వామివారు చేసిన ప్రయత్నం ద్వారా అనేక మంది వేదపండితులు రూపుదిద్దుకున్నారు. వారు అధ్యయనం చెయ్యటం, అధ్యాపనం చెయ్యటం కూడా మంచిగా జరుగుతున్నాయి. శంకరాచార్యులవారి యొక్క ఉద్దేశ్యం, ఉపదేశం కార్య రూపంలో తీసుకురావడానికి అనేక పథకాలు, చర్యలు, సంచారాలు చేయబడినాయి. ఇవన్నీ ప్రజలందరూ కూడా మంచిగా గ్రహించి వేదాధ్యయనం, శాస్త్రాధ్యయనం చేస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. ఇక్కడి జరిగే కార్యక్రమాలలో వేదశాస్త్ర పండితులు అందరు కలిసి హోమాలు, పూజలు చేయిస్తూ, సాయంకాలం ప్రవచనాలు ఇస్తున్నారు. కర్మ, భక్తి, జ్ఞాన మార్గాలు కూడా చక్కగా అనుసరిస్తున్నారు. ఈ ప్రాంగణంలో అనేక మంది వేదపండితులు పారాయణం చేశారు. శంకరజయంతి ఉత్సవంలో ఇక్కడ భీమరథ శాంతితో పాటు అనేక వేదశాస్త్ర పండితులని ఘనంగా సత్కరించారు. షణ్ముఖశర్మగారు చెప్పినట్టుగా శంకరజయంతి అనేది చాల గొప్పది. శంకరాచార్యులవారు ఏదో ఒక మతానికి, ఒక చిన్న సంప్రదాయానికి మాత్రమే చెందినవారు కాదు. సమగ్ర వైదిక ధర్మ మార్గ వికాసం శంకరాచార్యులవారి ఉద్దేశ్యం. సమగ్రం అన్నప్పుడు శాక్తం వైష్ణవం అన్నీ కూడా వస్తాయి. అంతః శాక్తః, బహిః శైవః వ్యవహారే చ వైష్ణవః

షట్పదీ స్తోత్రం గురించి షణ్ముఖ శర్మగారు చెప్తున్న విషయాలు వింటూ వచ్చినాము. నారాయణతీర్థ, మధుసూధన సరస్వతి స్వాములు, ఇంకా ఆళ్వార్లు, నాయనార్లు గురించి చెప్పినారు. అలంకారశాస్త్రం కూడా వివరిస్తూ 'మిత్ర శశి దృష్టే' అని అన్నారు. షట్పది స్తోత్రం గురించి పరమాచార్యులవారు గొప్పగా ఉపన్యాసాలిచ్చారు. ఆ కాలంలోనే సాధనగ్రంథమండలి వారు దానిని పుస్తక రూపంలో ప్రచురించారు. ప్రస్తుత సమయంలో శంకరాచార్యుల వారి ఉపదేశాన్ని మనం ఎలా తీసుకోవాలి, ఎలా ఆచరించాలి – వీటి గురించి ఆలోచిద్దాం.

షణ్ముఖశర్మ గారు ఆదిశంకరులవారి గురించి కవి, తార్కికుడు, విగ్రహారాధనను ప్రోత్సహించినవారు, అత్యున్నత స్థానంలో వున్న గురువు అని చెప్పారు. తార్కికుడు అంటే కుతర్కం కాదని శాస్త్రీయమైన తర్కమే సమ్మతం అని చెప్పారు. శంకరాచార్యుల అద్వైతతత్వమే భారతదేశ సమైక్యతకు కారణం. అంటే భాషా భేదాలున్నా మనమందరమూ ఈశ్వరుని యొక్క భక్తులము. ఈశ్వరుదు అంటే విభూతి పెట్టుకున్న ఆయన మాత్రమే కాదు. ఈశ్వరుదు అంటే దైవశక్తి. భగవంతుణ్ణి నమ్ముకున్న వాళ్ళందరూ ఈశ్వరీయ సంతానం.

**వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే ।**
**జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ ॥**
**మాతా చ పార్వతీ దేవీ పితాదేవో మహేశ్వరః ।**
**బాంధవాః శివ భక్తాశ్చ స్వదేశో భువనత్రయం ॥**



సంకుచితమైన దృష్టికోణం ఉంటే అది సంకటకారకంగా వుంటుంది. సందేహకారకంగా వుంటుంది. విశాలమైన దృక్పథం అవసరం. ఇంక్లూసివ్ గ్రోత్ అంటారు. అభివృద్ధి వికాసంలో అందరూ భాగస్వామ్యం కావాలి. అందరికీ ఫలప్రాప్తి కావాలి. అందరికీ సౌఖ్యం, పుణ్యం కలగాలి అనే దృష్టికోణంతో శంకరాచార్యులు చిన్న వయస్సులోనే కారుణ్యంతో కనకధారా స్తోత్రం చేశారు. హిందూమతం గురించి, సనాతన ధర్మం గురించి సరైన అవగాహన కల్పించడం ముఖ్యమైన అంశం. దానిని ఇవాళ్ళ ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో చెప్పవలసిన అవసరం వచ్చింది. ఎగ్జిబిట్ అంటే పదర్శనకోసం చూపించేది. అది కేవలం బాహ్యస్వరూపం. కానీ ఈనాడు ఇది ఎగ్జిబిషన్‌గ్రౌండ్ అయినప్పటికీ అంతరార్థం చెప్పవలసిన అవసరం ఉన్నది. ప్రచారంతో ప్రారంభమైన ధర్మం కాదు మనది. ప్రచారంతో పర్యవసానమయ్యేది సనాతన ధర్మం. ఆధీతి, బోధ, ఆచరణ, ప్రచారం ఇదీ సనాతనధర్మంలోని వరుస. కొందరు ప్రచారంతో మొదలుపెడతారు. మనం ప్రచారంతో ముగింపు చేస్తాం. నేను ఇన్ని రోజులుగా తెలుసుకున్నది నాతోనే వుండిపోకూడదు, జీవితంలో తెలుసుకున్న మంచి విషయాలు పదిమందికీ పంచిపెట్టడం కోసమే వాక్కుగానీ ఇతరం కోసం కాదు.

'మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్త్వం' మొదట్లో మౌనం ఆ పిదప వ్యాఖ్య. మౌనేన ప్రకటిత తత్త్వం అనంతరం వ్యాఖ్యయాపి ప్రకటిత తత్త్వం. మౌనం చేత ప్రకటితం చేయబడిన తత్త్వం సనాతన ధర్మం. అందుకు మౌనమే ఇక్కడ ఉపదేశం. సనకసనందనాది మహర్షుల సందేహాలని మౌనంతో వివరణ చేసినారు.

'మౌనేన మందస్మిత భూషితేన, మహర్షి లోకస్య తమోనుదం తమ్. విద్రావితాశేష తమో గణేన, ముద్రావిశేషేణ ముహుర్ మునీనాం. నిరస్య మాయాం దయయా విధత్తే, దేవో మహాన్ తత్త్వమసీతి బోధమ్.

దక్షిణామూర్తి దయతో మౌనంగా ప్రకటించిన వ్యాఖ్య మహర్షులకు అర్థమైంది. ఈ రోజుల్లో హిందువులు మౌనంగా ఉంటే మిగిలినవాళ్ళకి అర్థం అవ్వదు. అందుకని సంచారం, ప్రచారం అనేవి అవసరం అయ్యాయి. సంచారప్రచారాలు అవసరమైనప్పటికీ





ముందుగా 'ఆచారం - విచారం' అనేవి ముఖ్యం, అంటే సంధ్యావందనం, నామజపం లాంటి ఆచారాలు. ఆ రోజుల్లో వీరయ్యగారి తండ్రి కాకతీయ వెంకటేశ్వర్లుగారు పెద్దస్వామివారితో మాట్లాడి హిందువులందరు భగవంతుని నామ జపం ఉదయం సాయంత్రం చేయాలని టిటిడి ద్వారా శ్రీముఖం ఇప్పించారు. ఆ సమయంలో చైర్మన్‌గా వున్న వెంకటపతిరాజుగారు, మన జయేంద్ర సరస్వతీ స్వామివారు, అటువైపున అభినవవిద్యాతీర్థస్వామివారు, భారతీతీర్థస్వామివారు అందరూ కలసి రెండు శ్రీముఖాలు ఒకే పత్రంలో టిటిడి తరఫున ఉదయం సాయంత్రం భగవన్నామ స్మరణం చేయాలనే సందేశాన్ని ఇప్పించినారు. 'ఆపాతాళ నభస్థలాంత' అంటాం కాదా ! అలా శంకరాచార్యులు సమగ్ర వికాసం తెచ్చారు. శాస్త్ర దృష్ట్యా పామరులు అయినవారు నామజపం నుంచీ ప్రారంభం చెయ్యాలి. కర్మ మార్గము, ధర్మ మార్గము, జ్ఞాన మార్గము వరకు అందరి యొక్క అవసరాలను గుర్తించినవారు ఆదిశంకరులు. జ్ఞాన ప్రవచనం అంటే 'జ్ఞానాదేవ తు కైవల్యం' అని మహావాక్య ప్రవచనాలు చెప్తే చాలదు. జ్ఞాన ప్రవచనం పేదవారికి అందించడమంటే పామరులకి, శాస్త్రము, విద్య తెలియనివారికి అందేలా చూడాలి. ద్రవ్య దారిద్ర్యం వేరు. భావ దారిద్ర్యం వేరు ఇప్పుడు ద్రవ్య దారిద్ర్యం తగ్గింది. సౌకర్యాలు వచ్చినాయి. టెక్నాలజీ వచ్చింది. పంటలు బాగా పండిస్తున్నారు. బియ్యం పప్పు అందరికీ లభిస్తున్నాయి. కడుపులో ఆకలి లేకుండా సుభిక్షం వుంది. మనస్సులో ఒక ఆకలి వుంటుంది. దానికి జ్ఞానయజ్ఞం అనేది కావాలి.

'జ్ఞాన యజ్ఞేన తేనాహం ఇష్టః స్యామితి మే మతిః' 'చతుర్విధా భజంతే మామ్ జనాః సుకృతినోర్జున,

ఆర్తో జిజ్ఞాసు: అర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ. తేషామ్ జ్ఞానీ నిత్యయుక్త:' 'జ్ఞానీ త్వాత్మైవ మే మతం' ఎవరికి ఏమి ఇవ్వాలో భగవంతుడు నిర్ణయిస్తాడు. జ్ఞానం కోరుకుంటే ఇంకా ప్రేమతో ఆయన అనుగ్రహిస్తారు. ఇంత భాషాపరమైన వ్యత్యాసాలున్నా దేశంలో సత్యాన్ని మహాత్ములు నిలబెట్టారు. సన్యాసము తీసుకోకముందు పరమాచార్యుల వారు టెంపెస్ట్ అనే షేక్స్పియర్ నాటకంలో ఒక పాత్ర చేశారు. ఈ విషయం వారే చెప్పారు. ఆ నాటకంలోని ఒక సందర్భంలో ఒక పెద్దవయసువున్న వ్యక్తి వర్షప్రవాహంలో కొట్టుకుపోతున్నపుడు ఒక చిన్నపిల్లవాని యొక్క చిరునవ్వు ఆ భయంకరమైన పరిస్థితిలో కూడా విశ్వాసాన్ని ఆశ్వాసాన్ని కలిగించిందట. దానికి స్వామివారు 'ఇన్నోసెంట్ స్మైల్' అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఆర్టిఫిషియల్ డైమండ్స్‌తో పాటుగా ఆర్టిఫిషియల్ స్మైల్ కూడా వచ్చేసింది. ఆర్టిఫిషియల్ నాలెడ్జితో పాటు అన్నీ ఆర్టిఫిషియల్ అయిపోయినాయి. ఆదిశంకరులు సత్యాన్ని నిలబెట్టినవారు. ఆయన సొంత తత్త్వం కాదు, ఉపనిషత్తులలో బోధింపబడిన తత్త్వం 'ఔపనిషన్మతం' అంటారు. షణ్ముఖశర్మగారు చెప్తూ మహాభారతం, విష్ణుపురాణం శంకరాచార్యులవారు ఉల్లేఖనం చేశారని అన్నారు. దేనినీ కించపరచకుండా సమగ్రంగా చేసుకుంటూ అద్వైత తత్త్వానికి తగిన వాక్యాలు పురాణాలలో వున్నా తీసుకున్నారు. ఈ తత్త్వాన్ని సామాన్య జనానికి అందించాలి. దానికి ఉపయోగపడేవే పురాణాలు. సులభమైన స్పష్టమైన అవగాహన కోసం ఆయన తత్త్వాన్ని సామాన్యులకు కూడా చెప్పడానికి పురాణాలను ఉదాహరించారు.

ప్రజలందరికీ అవగాహన కలిగేలా మౌనంగా వారు చేసిన పరివర్తన చాల గొప్పది. దేశంలో పరివర్తన తీసుకురావాలి అంటే దానికోసం పెద్ద మిషనరీ కావాలి. ఈ మిషనరీకి మనుషులు ఎక్కువ కావాలి. ఆ మిషనరీలు వేరు! శంకరాచార్యులవారు విజనరీ మరియు మిషనరీ రెండూ వున్నవారు. ఈయన చిన్న వయస్సులో ఇంత ఆలోచన



చేసి మన సంస్కృత భాషను కాపాడారు. తప్పులు, దోషాలు లేని భాష సంస్కృతం. అందరినీ గౌరవించే భాష. అందరినీ గౌరవించడం శంకరాచార్యులవారి తత్త్వం. ఎవ్వరినీ కించపరచకుండా అందరినీ గౌరవిస్తూ భాషను కాపాడారు. సంస్కృత వాఙ్మయాన్ని కాపాడారు.

స్తోత్రాలు కూడా ఎంతో లలితమైనవి వున్నాయి. 'అచ్యుతం కేశవం రామనారాయణం' లాంటివి పాదాది కేశాంత స్తోత్రం, సౌందర్యలహరి లాంటి సాహిత్యం, అలంకారం, భాషాపరంగా, భావనాపరంగా, ఉపాసనాపరంగా అనేక స్తోత్రాలు చేసినారు. ఆయన స్వయంగా పండితులైనా, ప్రజలకోసం దిగి వచ్చి చాలా లలితమైన భాషలో మనకి చెప్పారు. హిందువుల యొక్క సమాజ తత్త్వం ఏమిటని ఈ రోజుల్లో అడుగుతారు. అంటే పారిశ్రామిక రంగానికి చెందినవారా, అధికారరంగానికి చెందినవారా లేదా ఉదారమైన ఆలోచనలున్నవాళ్ళా, సంకుచితమైన ఆలోచనలు ఉన్నవాళ్ళా, లేదా కఠినమైన పద్ధతిని అనుసరించేవాళ్ళా అసలు హిందువుల తత్త్వం ఏమిటి అనే ప్రశ్నకు ఆదిశంకరులు భజగోవిందంలో సమాధానం చెప్పారు. పేదవాళ్ళకి సహకరించాలి – 'దేయం దీన జనాయ చ విత్తం' మనం సోమరితనంతో పనిచేయకుండా వుండకూడదు, నిజాయితీతో కృషిచేసి సంపాదించిన డబ్బుతో సుఖంగా జీవించటం నేర్చుకోవాలి. 'యల్లభసే నిజ కర్మోపాత్తం విత్తం తేన వినోదయ చిత్తం'. జీవితంలో పని చేయాలి. అత్యాశ ఉండకూడదు, నిరాశ కూడా ఉండకూడదు. జీవితం వ్యర్థం అన్న ఆలోచన లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకి సాగడం ముఖ్యము అని భజగోవిందం ద్వారా ఆయన సామజికతత్త్వం నేర్పించారు.

కాళిదాసు చెప్పినట్టుగా సనాతనధర్మంలో ఎక్కడ మనం కఠినంగా వుండాలో అక్కడ ఆ సమయానికి కఠినంగా వుండాలి. ఎక్కడ మృదువుగా వుండాలో అక్కడ మృదువుగా వుండాలి. ఆ మృదువు కఠినానికి మధ్యే మార్గంలో మన భారతీయ ఆలోచన వుంటుంది. ఇలా చెప్పినవారు మన భారతీయ ప్రతినిధి శంకరాచార్యులవారు. భూఖండంలో ఏ ఖండం వున్నా, ఆయన భారతాన్నే ఉపాసన చేశారు. 'పరబ్రహ్మ లింగం భజే పాండురంగం' అని పరబ్రహ్మ స్వరూపాన్ని తెలిపారు. శాస్త్రం, శాస్త్ర సిద్ధాంతాన్ని ఆయన మార్చకుండా, అందరూ శాస్త్ర సరళి అనుసరించి జ్ఞానం అనే మెట్టు ఎక్కి చిత్తశుద్ధిని పొంది 'జ్ఞానాదేవ తు కైవల్యం' అనే మోక్షస్థితిని పొందడానికి సహకరించారు. జ్ఞానాన్ని ప్రజలలో క్రమశిక్షణ, క్రమమైన శిక్షణ ద్వారా స్థాపితం చేసినారు. అందుకని ఆయన ఒక జ్ఞాని, దీర్ఘ దర్శకుడు, సంచాలకుడు, వ్యవస్థాపకుడు. అనేక ధర్మసూత్రాలను స్థాపితం చేసినవారు. ఒక

ఆర్గనైజర్, అడ్మినిస్ట్రేటర్, ఆథర్ ఇలా బహుముఖ ప్రతిభ కలిగినవారు. భారత దేశంలో ధర్మప్రచారం చెయ్యడానికి ఇప్పుడు మనం ఏమి చెయ్యాలనేది ఆలోచించాల్సిన విషయం. ఒక వ్యక్తిగా ఆయన చేసిన సాధన గురించి తెలుసుకున్నాము. ఇప్పుడు ఇన్ని సౌకర్యాలు ప్రచార సాధనాలు అందుబాటులో వున్నపుడు సమిష్టిగా మనం చేయవలసిన కార్యక్రమాలు ఏవి? ముందు ఈ దేశంలో వేదశాస్త్రాలని కాపాడాలి. వాటికున్న నియమాలను పాటించాలి. 'ఆచార హీనం న పునన్తి వేదాః', 'ఆహార శుద్ధౌ సత్వ శుద్ధిః' అని అంటారు కదా వేదాలు ఫలితాలు ఇవ్వాలంటే స్వరం ప్రకారం ఉచ్చారణ చేయాలి, శుచిగా స్నానం ఆచరించి, నిష్ఠతో సంధ్యావందనం, నిత్యకర్మలు చేయాలి. అప్పుడే వేదపండితుల 'శతమానం భవతి శతాయుః పురుషశ్శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి' అనే దీవెనలు మనకు ఫలితాలు అందిస్తాయి.


వేదమంత్రాలు ఫలితం ఇవ్వాలంటే మనం శాస్త్రీయ పద్ధతిలో వేద పాఠశాలలు నడపాలి. చదువుకునే వాళ్ళు ఏదో ఒక గ్రంథం వల్లించాలి, పట్టా తీసుకోవాలి. దీనితో ముగింపు అనుకోకుండా వేదం, శాస్త్రం అనేది జీవిత సంకల్పంలా ఉండాలి. జీవితంలో జీవనోద్ధారం జీవోద్ధారం రెండూ జరగాలి. ఇల్లు కట్టుకోవాలి, సంసారం నడపాలి, కుటుంబాన్ని సంతోషంగా చూసుకోవాలి, వాహనాలు కావాలి – వీటి కోసం ద్రవ్యం కావాలనుకోవడం జీవనోద్ధారం.

**అంగుష్ఠ తర్జనీ యోగ ముద్రా వ్యాజేన దేహినాం**
**సుత్యర్థం బ్రహ్మ జీవైక్యం ధర్మయన్నో అవతాచ్ఛివః'**
**'అనేక జన్మ సంసిద్ధః తతోయాతి పరాంగతిమ్'**
**'తపస్విభ్యో అధికో యోగీ జ్ఞానిభ్యోపి మతోధికః**
**తస్మాత్ యోగీ భవార్జున'**

జీవబ్రహ్మైక్య సాధనలో శివుడే కవచంగా ఉండి మనల్ని కాపాడతాడు. అలాంటి అద్వైత తత్త్వం ఒక్క రోజులోనో ఒక్క జీవితంలోనో నేర్చుకునే విషయం కాదు. ఆ అద్వైత జ్ఞానాన్ని పొందాలంటే వేదాలను, ఉపనిషత్తులను తెలుసుకోవడం ముఖ్యం. కనుక జీవోద్ధారానికి వేదసంరక్షణం అవసరం. గురుకుల పద్ధతిలో నిత్యకర్మానుష్ఠానంతో తపోనిధులుగా వీళ్ళు వుండాలి. ఈ వేదం శాస్త్రం చదివినవాళ్ళు నిధితో పాటు తపోనిధులుగా వుండాలి.

## గుళ్ళు మందిరాలు ఉన్నాయి - గుణమందిరాలు నిర్మించాలి

'దామోదర గుణ మందిర' – మన దేశంలో అనేక గుళ్ళు, మందిరాలు వున్నాయి. మనం ఇప్పుడు నిర్మాణం చెయ్యాల్సిన మందిరాలు – గుణ మందిరాలు. వీటిని మనం నిర్మిస్తే ఫామిలీ కోర్టులు, వృద్ధాశ్రమాలు ఎక్కువ కావు. కొంతకాలం ఇండియాలో



వుంటారు. కొంతకాలం అల్లుడి దగ్గర, అబ్బాయి దగ్గరకు వెళ్ళివస్తాము అంటారు. దేశ పరిస్థితికూడా మారాలి. ఇప్పుడు సేవ చేసేవాళ్ళు దొరకడం కూడా అరుదుగా ఉంటోంది. ఇండియాలో వున్నప్పుడు సేవ చేస్తాం, అక్కడ వున్నప్పుడ అక్కడ సేవలు చేస్తాం అంటారు. అందుకని మన భారతదేశం యొక్క పర్యావరణం మారాలి, పరిస్థితి మారాలి. ధర్మాన్ని కాపాడడానికి ప్రభుత్వం కూడా ధర్మాన్ని గుర్తించాలి. టాక్స్‌లు కట్టించుకోవడం, పరిపాలన చెయ్యడం వరకే వాళ్ళ బాధ్యత అనుకుంటే, వాళ్ళు మన ధర్మంలో ప్రవేశించకుండా ఉండాలి. ఒకవేళ ప్రవేశిస్తే, సరియైన పద్ధతిలో వుండాలి. ప్రవేశించకుండానైనా వుండాలి. లేదా ప్రవేశిస్తే శాస్త్రీయ మర్యాదను ఉల్లంఘన చెయ్యకుండా వుండాలి.

ప్రభుత్వం వాళ్ళు వన్ వేగా, ధర్మాన్ని వాళ్ళ యొక్క అవసరానికి వాడుకుంటారు. మన ధర్మాన్ని శాస్త్ర ప్రకారంగా శాస్త్రీయ పద్ధతిలో ప్రచారం చెయ్యాలి. ధర్మమనేది ప్రభుత్వాలకి కూడా ముఖ్యం. లేకపోతే ఇంత పెద్ద ప్రజాతంత్రం నడవటం కష్టం. 'మహతే క్షత్రాయ మహతాధిపత్యాయ మహతే జానరాజ్యాయేత్యాహ' అని వేదపండితులు వేదంలో చెప్తారు. ఇంత పెద్ద జనరాజ్యం వున్నప్పుడు, నిర్వహణ ఒకరికే కష్టమైనప్పుడు, సమిష్టిగా చేయడం ఇంకా కష్టం. అధికారాలు అందరికీ రావచ్చు కానీ కర్తవ్యాన్ని కూడా మనం పంచి పెట్టాలి. ప్రజలు కూడా గుర్తించాలి. ధర్మం అనేది ఈ దేశం యొక్క ఆత్మ, ప్రాణం. ఆ ప్రాణాన్ని కాపాడితే అపానం, వ్యానం, ఉదానం, సమానంను కాపాడవచ్చు. ప్రశ్నోపనిషత్తులో 'ప్రాణే ఉత్క్రామతి సర్వాయేవ ప్రాణా ఉత్క్రామంతే' అని చెప్తారు. ముఖ్యమైన ధర్మాన్ని దూరం పెట్టి, సంబంధం లేకుండా వుండే దేశమా మనది! ధర్మం ఆత్మ అనేది లేకుండా ఈ దేశం ఎలా వుండగలుగుతుంది. మన దేశానికి ప్రధానం ధర్మం. అందువల్ల అనేక పథకాల ద్వారా ధర్మాన్ని ప్రచారం చెయ్యాలి.

మన దేశంలో వుండే గుడి గోపురాలు, మఠ మందిరాలు ఏవైతే వున్నాయో అవన్నీ చక్కగా జరిగేటట్టు చేయాలి. పాతకాలంలో 'శ్రోత్రీయం సర్వమాన్యం' అనే మంచి పనులకు టాక్స్ ఫ్రీ ఉండేది. ఇప్పుడు మనం మంచిపని చేయాలన్నా పర్మిషన్లు తీసుకోవాలి. తప్పు లేదు కాని ఈ విధానంలో ప్రభుత్వం ఇంకా ఉదారంగా వుండాలి.



గోశాల నడిపేవారికి కరెంటు మార్కెట్ రేటులో కట్టడం కష్టం. ఇలాంటి ముఖ్యమైన, ధార్మికమైన, ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలు ప్రజలు చేస్తున్నపుడు, ప్రభుత్వం ఇంకా సహకరించాలి. అప్పుడు ధర్మాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. ప్రభుత్వానికి చాలా పనులు వున్నాయి. నిజమే కానీ ధర్మం పెరిగితేనే ప్రజల ఆలోచనా విధానంలో మార్పు సాధ్యమవుతుంది.

ప్రక్షేపం, అధిక్షేపం, విక్షేపం – ఈ మూడు ఎక్కువగా వున్నాయి. శివఅష్టోత్తరం చేయడం అనేది పిచ్చితనం అని కొందరు, శివుని అష్టోత్తరాన్ని మాది అంటారు కొందరు, పుస్తకాల్లో ఏదో కొత్తగా జోడించారు అని కొందరు అంటుంటారు. ఇలాంటి వాటిని ప్రక్షేపాలు అంటారు. అధిక్షేపం అంటే మాటల తీరు. ఎవరినైనా ఏమైనా మాట్లాడవచ్చు. ఇక విక్షేపం. ఒకే సందర్భంలో సత్సంగం జరుగుతున్నప్పుడు, మధ్యలో వ్యాపార అవసరం కోసం ప్రకటన రూపంలో విక్షేపాలు కలుగవచ్చు. ఇంతవరకు ఏది చెప్పారో దానికి వ్యతిరేకంగా రెండు నిమిషాలు చూపిస్తారు. ఇలాంటి విక్షేపాల వలన ఏకాగ్రతకి ఇబ్బంది అవుతుంది. మంచి పని చేస్తున్నప్పుడు సరిగ్గా అర్థం చేసుకోకుండా వుండేందుకు ఆస్కారం అవుతుంది. దేశంలో, సమాజంలో జరిగే మంచి పని నిరంతరంగా నిరంతరాయంగా వుండాలి. దానికోసం ఈ విక్షేపాలు (డైవెర్షన్స్) అనేవి వుండకుండా చూసుకోవాలి.


కాలానుగతంగా సంక్షేపం(క్లుప్తం) కూడా ఎక్కువైంది. విష్ణుసహస్రనామంలో విశ్వమే విష్ణువు అన్నారు. కానీ కొందరు మంచిపనులకి మాకు టైం లేదు అని చెప్తారు. మనకోసం పార్వతీదేవి పరమశివుణ్ణి ఇలా అడిగారు.

**'కేనోపాయేన లఘునా విష్ణోర్నామ సహస్రకం**
**పఠ్యతే పణ్డితైర్నిత్యం శ్రోతుమిచ్ఛామ్యహం ప్రభో'**

ఈ విశ్వంలో పండితులే కాకుండా పామరులు కూడా తరించాలని, విష్ణుసహస్త్రనామము సంక్షిప్తంగా ఎలా పఠించవచ్చో చెప్పమన్నారు. సమయము, శక్తి లేదు అనే వారికి ఈ సంక్షేప మార్గం. సమయము సౌకర్యం శక్తి వున్నవారికి విస్తారంగా చేయటమే మార్గము. ఆపత్కాల ధర్మాన్ని మనం సామాన్య కాలంలో వాడుకోకూడదు. ధర్మం విషయంలో మనం అన్నీ మంచిగా చెయ్యాలి. ఈ దేశంలో ముఖ్యంగా దక్షిణప్రాంతంలో ప్రాచీన శాస్త్ర సాంప్రదాయాలు ఇంకా మిగిలి వున్నాయి. ఇక్కడ కూడా మనం కాపాడుకోకపోతే ఇంక మనం ఎవరికి అందిస్తాం ఎప్పుడు అందిస్తాం. అన్నీ ఉన్న చోటు ఇది. ఇక్కడే అగ్నిహోత్రులు, శాస్త్ర పండితులు, ఇంకా భాష్యం చదువుకున్న వాళు ్ళ వున్నారు. ఈమధ్య మీమాంస – శబరస్వామి భాష్యం, మహాభాష్యం, శాస్త్రభాష్యాలు, యోగభాష్యం వంటి భాష్యపారాయణం ఏర్పాటు చేశాము. మరికొన్ని భాష్య పారాయణాలు ఏర్పాటు చేయబోతున్నాము. ఇలా ఉద్గ్రంథాలు చదువుకున్న వాళ్ళు (హయ్యర్ స్టడీస్) దక్షిణదేశంలో ఉన్నారు.. ఉత్తరదేశంలో లేరని కాదు. అక్కడ కూడా వున్నారు. కానీ ఇక్కడ మనకు పటిష్ఠముగా చాలామంది వున్నారు. గుడి గోపురాలు కూడా సశాస్త్రీయంగా వుండాలి. అందరూ గుడి కట్టేస్తుంటే గుడిలో గంట కొట్టేదెవరు? ధర్మప్రచార విషయంలో సమగ్రమైన ఆలోచన మనము చేయాలి. ఆ రోజుల్లో అనేక యంత్రప్రతిష్ఠలు చేశారు. అనేక క్షేత్రాలలో శంకరాచార్యులు వివిధ ధార్మికమైన కార్యక్రమాలు చేశారు. అలా చేసినప్పటినుండి పూజలు, అర్చన, అభిషేకాలు చెయ్యటానికి మంచి ఉపాసకులు, పండితులు తరతరాలుగా వస్తూనే వున్నారు. వారందిరిని మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. కొన్ని విషయాలలో వంశపారంపర్యం గురించి చర్చలు జరుగుతుంటాయి. కానీ ధర్మం శాస్త్రం విషయంలో వంశ పారంపర్యానికి ఏది అనుకూలమో మనము అది చెయ్యాలి. 'కుమార అధ్యాపక' అని మొదలు పెట్టి 'నియమ మధ్యమ' దాకా టిటిడి వారు కూడా వివిధ స్కీములతో వేదపండితులను ప్రోత్సహిస్తున్నారు.

'ఏవం పరంపరా ప్రాప్తం ఇమం రాజర్షయో విదుః స కాలేనేహమహతా యోగో నష్టః పరంతప' అని కృష్ణ పరమాత్మ ఆయన యొక్క ఆవేదనను తెలియ చేసినారు. అప్పుడే అంత ఆవేదన వచ్చిందంటే ఇప్పుడు మనకు ఎంత ఆవేదన వుండాలి. అందుకని వంశ పారంపర్యమైన, శాస్త్రీయమైన నమ్మకాలు ఏవైతే వున్నాయో వాటిని మనం మంచి విత్తనాలు వలె కాపాడాలి. తర్వాత కాలంలో మంచి విత్తనాలు దొరకాలంటే కష్టం. అందుకని వంశపారంపర్యమైన కృష్ణ, గోదావరి తీరంలో 'సంధ్యా స్నానం జపో హోమః దేవతానాం చ తర్పణం' అని విధి విధానంగా స్నానం సంధ్యలు, ఎవరు అనుష్ఠానం చేస్తున్నారో వారందరికి తగు సౌకర్యాలు అనుకూలాలు ప్రోత్సాహాలు కలిగించాలి. శాస్త్రాలన్నీ కూడా ఆచరణలోకి వచ్చేటట్టుగా మనం ఏర్పాటు చేయాలి.

వేదశాస్త్రం, ఆగమశాస్త్రం, శైవాగమం, పాంచరాత్రం, వైఖానసం మొదలైన శాస్త్రాల సంరక్షణ జరగాలి. శంకరాచార్యుల యొక్క అద్వైత తత్త్వానికి అనుకూలంగా మెట్లుగా వుండేవే ఇవి అన్నీ. భక్తే లేకపోతే, బొట్టే పెట్టుకోకపోతే, బట్టలే శాస్త్రీయబద్ధంగా కట్టుకోకపోతే, తులసి, బిల్వము ఏదో తెలియకుండా వుంటే ఇంక అద్వైతమనేది ఎక్కడ వుంది. ఒక ఇంగ్లీష్ మాట సెక్యులరిజం అనే



పదానికి ధర్మ నిరపేక్షత అని అర్థం చెప్తారు. ధర్మం అనేది అంగహీనం అయిపోతుంది. అంగం బాగుంటే శిరస్సు బావుంటుంది. కర్మేంద్రియాలు జ్ఞానేంద్రియాలు కూడా బాగుండాలి. కల్చర్ ఇప్పుడు స్ట్రెచ్చర్ మీద వుంది. అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ మనం రెడీ చెయ్యాలి. దేవాలయాలకు వైదికమైన, లౌకికమైన, కళ సంబంధిత కార్యకర్తలు – అంటే వీధి నాటకాలు, బుర్ర కథలు, సన్నాయి ఇలాంటివి తెలిసినవారు కావాలి. ధ్వజారోహణం అనేది పెద్ద గుళ్లల్లో చేస్తారు. ధ్వజారోహణం చేసేటప్పుడు ఒక స్వరంతో, నృత్యంతో, తాళంతో పద్ధతిగా చేస్తారు. కానీ ప్రస్తుతం అర్చకులు నోటితో చదివి, భేరీ నాదంతో ముగిస్తున్నారు. ఆ స్వరాన్ని, నృత్యాన్ని, పద్ధతిని సమగ్రంగా నిర్వర్తించాలి. దేవాలయాలు చిన్నవైపోయినాయి. రాజవీధి, మాడవీధి, రథోత్సవం లాంటివన్నీ అరుదుగా పెద్ద దేవాలయాల్లో వున్నాయి, చిన్న దేవాలయాలలో కూడా పూజా కార్యక్రమాలు, ప్రసాద వితరణ ఇవన్నీ విస్తారం చేయాలి. ఏ స్వామికి ఏ పుష్పము ప్రీతికరమో అలాంటి సుగంధ పుష్పములను శాస్త్రప్రకారం అర్పించాలి ఏ దేవతను ఏ ద్రవ్యంతో పూజించాలి అనే విషయం తెలియజేసి దేవాలయ పరిరక్షణ ప్రధానంగా చేయాలి.

మొదటిది వేదశాస్త్ర పరిరక్షణ రెండవది దేవాలయ పరిరక్షణ. మూడవది కుటుంబలో ధర్మపరిరక్షణ అంటే ఇంటింటికి దీపం వెలిగించడం, నిత్యపారాయణ, ముగ్గులు వేయడం ఇలాంటివి. షణ్ముఖశర్మ గారు చెప్పినట్టు శంకరాచార్యులవారి సాహిత్యాన్ని కొంచెం కొంచెంగా నేర్చుకోవాలి. నిత్యపారాయణ కార్యక్రమాలు మనం చెయ్యాలి. ఇంటికి వచ్చిన అతిథికి ఆతిథ్యం, మర్యాదలు చేయాలి. ఏదైనా వివాహాలు లాంటి కార్యక్రమాలు వున్నా బంధువుల కంటే స్నేహితులే ఎక్కువగా వుంటున్నారు. అందుకని మనం ఇళ్లల్లో మంచి కార్యక్రమాలు పాటించాలి. యువకులు కూడా దాంట్లో భాగస్వాములు కావాలి. సెలవులు లేవు మేము స్కూలుకు వెళ్ళాలి అని చెప్పి మానేయకూడదు. మనం చైత్రమాసం నుంచీ ఫాల్గుణమాసం వరకూ చేయవలిసిన పండుగలన్నీ పెద్దవారికి మాత్రమే తెలుస్తున్నాయి. చిన్నవారికి కూడా తెలిసేట్టుగా చేయాలి. గణేశచతుర్థి కావచ్చు, వరలక్ష్మీ వ్రతం కావచ్చు, దేవి నవరాత్రులు కావచ్చు, స్కూల్లో సెలవులులేని పండుగల గురించి కూడా పిల్లలకు చెప్పేటట్టుగా అవకాశం ఏర్పాటు చేసుకోవాలి. తమిళనాడులో ఇదివరకు అమావాస్యనాడు ఒక గంట లేటుగా స్కూలు ప్రారంభించేవారు. ఇప్పుడు మన శంకర స్కూళ్ళల్లో అలా పాటించమని చెప్తున్నాము స్కూళ్లల్లో కాలేజీలలో నేర్పక పోయినా, స్వచ్ఛంద సంస్థలు వాటిని నేర్పుతున్నాయి కానీ ఇంకా నేర్పవలసిన అవసరం వుంది.

ప్రజలందరికీ కూడా సంస్కృతంలో పరిచయం కలగాలి. అంటే ఇంత పెద్ద రామాయణం, భాగవతం, భారతం అనేవి సంస్కృతంలోనే ఉన్నాయి. వేదశాస్త్రాలు సంస్కృతంలోనే వున్నాయి. సంస్కృత భాష అన్ని భారతీయభాషలను ఒకే తాటిపై తెచ్చే భాష. కనెక్టింగ్ భాష. దీని ప్రచారం కోసం శంకరాచార్య భక్తులందరూ సిద్ధం కావాలి. అందరూ స్తోత్రాల్ని చదివేటట్టుగా ఏర్పాటు చేయాలి. బ్రహ్మసూత్రానికి 4 అధ్యాయాలు, 16 పాదాలు, ఒక్కొక్క అధ్యాయానికి 4 పాదాలు. దీనినే సాధనా అధ్యాయం, సమన్వయ అధ్యాయం, అధిరోహణాధ్యాయం, ఫలాధ్యాయం అని అంటారు. బ్రహ్మసూత్రంలోని మొదటి 5 పాదాలలోనే వేదాంతం విడమరిచి చెప్పేశారు. మిగతా 11 పాదాలలో పూర్వపక్ష సిద్ధాంత రీత్యా అద్వైత తత్త్వాన్ని స్థిరపరిచారు.

సనాతన ధర్మానికి చెందినవారు, సహజంగా మనలని మనం చూసుకుందాము, మిగతాది భగవంతుడు చూసుకుంటాడు ఇతరుల గురించి విమర్శన మనకి అనవసరం అని అనుకుంటూ ఉంటారు. శంకరాచార్యులు భాష్యంలో 'కిం పరపక్ష నిరాకరణేణ పరద్వేష



కారణేణ' – ఇతరుల గురించి (శూన్యవాదం ఇత్యాది) మనం ఎందుకు మాట్లాడాలి అనే ప్రశ్నను తనే వేసుకుని, ప్రజలకి అందించవలసిన శ్రేయస్సు అందించాలి కాబట్టి విశదీకరిస్తున్నాను అని జవాబు చెప్తారు. భోధన మాత్రమే మన ఉద్దేశ్యం కాదు డెలివరీ నుండి ఫలప్రాప్తి వరకు మనకు కర్తవ్యం వుంది. మంచి పండితులు బాగా మాట్లాడారని పేరు తెచ్చుకోవడం మాత్రమే కాదు, ఫలప్రాప్తి కూడా సాధించాలి. సందేహాలు మనస్సులో కలుగకుండా స్థిరబుద్ధిగా వుండేటట్టు చెయ్యాలి. 'దృఢం భక్త్యా బద్ధ్వా శివ భవదధీనం కురు విభో' అనేటట్టుగా దృఢమైన విశ్వాసం వచ్చేట్టుగా మనం పని చేయాలి. 'నిశ్శ్రేయసాత్ విహన్యేత అనర్థం చేయ్యాత్' నిస్సందేహంగా, విఘ్నం కలిగించకుండా జ్ఞానమార్గాన్ని గురించి చెప్పాలి.

'ప్రాయేణ ప్రఖ్యాత ప్రణేతృకాసు శ్రుతిష్వవలంబేరన్ తత్ బలేనచ శ్రుత్యర్థం ప్రతిభిత్సేరన్' అంటే ప్రముఖమైన వ్యక్తులను, విద్వాంసులను చాలామంది అనుసరించడం లోకరీతి. అలా ఉన్నప్పుడు ఒక్కోసారి దానివలన ఏది వేద మార్గం, ఏది బాహ్యమైన మార్గం అని తెలియని భ్రమ ఏర్పడి సమాజంలో సంకటాలు, సంశయాలు, శంకలు కలుగుతాయి. అలా తెలిసీ తెలియని మార్గాలను ఆచరించడం వలన కొన్నిసార్లు ఫలితాలు వచ్చినా విపరీత ఫలితం వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి వేదాన్ని, వేదార్థాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. కొందరికే శక్తిసామర్థ్యాలు, గ్రహణధారణను భగవంతుడు ప్రసాదించాడు. మనం ఊతంగా వాడుకోవడానికి కర్ర పట్టుకోవాలి. అలా అవలంబనం అవసరమవుతుంది. మన జీవితంలో వేదాలే మనకు అవలంబనం. వేదభాష్యాన్ని, వేదఅభిప్రాయాన్ని తెలుసుకోవాలంటే వేదం వాఙ్మయం, సంస్కృతం మనం నేర్చుకోవాలి.

కాళిదాస, వాల్మీకి సాహిత్యం వేరు, వేదవాఙ్మయం అనేది వేరు. విద్యారణ్య భాష్యాన్ని సంస్కృతం చదువుకున్న వారందరు చదవలేరు. వేద శబ్దాలకు అర్థం తెలుసుకోవాలంటే భాష్యం మనం తెలుసుకోవాలి. అలా వేదాంత జ్ఞానం తెలుసుకోవాలంటే శాస్త్రీయ పద్ధతిలో వ్యాకరణం, మీమాంస, పూర్వోత్తర మీమాంస, తర్కం ఇలాంటివన్నీ తెలుసుకోవాలి. అది అందరికీ సాధ్యం కాదు కనుక ఏది సులభంగా వుందో దానిని పాటిస్తున్నారు. ఇప్పుడు ఆకలికోసం కొన్ని తినేస్తారు. శీఘ్రంగా తినాలి సమయం లేదు. మనం కొన్ని లఘు ఉపాయాలు చేస్తాము. లఘున్యాసం చేసినప్పుడు మనకు సమగ్రమైన అవబోధ జరగదు. దాని కొరకే భగవత్పాదులు, అందరూ వేరే దారికి వెళ్లి పోకూడదనే దృష్టితో స్వాతంత్ర్యం తీసుకోవడం అనేది తప్పు, సాధ్యం కాదని చెప్పారు. కొన్ని విషయాలలో స్వతంత్ర ప్రవర్తన

సరి పోతుంది కానీ అన్ని విషయాలలో కాదు.

'తస్మాత్ శాస్త్రం ప్రమాణన్తే కార్యాకార్య వ్యవస్థితౌ, జ్ఞాత్వా శాస్త్ర విధానోక్తం కర్మ కర్తుమిహార్హసి' – అని శ్రీకృష్ణపరమాత్మ శాస్త్రాన్ని అర్థం చేసుకుని శాస్త్ర ప్రమాణంతో ధర్మకార్యాలు ఆచరించమని బోధించారు. అందుకని ఈ దేశంలో ధర్మం, శాస్త్రం ముఖ్యం. మన ధర్మంలో దానం కూడా అంతర్గతమైన విషయం. వేసవి కాలంలో చలివేంద్రాలు నడపటం లాంటి వాటితో మొదలుపెట్టి గోదానం వరకు ఎన్నో గొప్ప దానాలు ఉన్నాయి. దానాలు చేయటంలో ముఖ్యోద్దేశ్యం దేశము యొక్క సామజిక తత్త్వం. పేదవారు, జమీందారులు, చదువుకున్నవారు, చదువుకోనివారు ఉన్నారు. అందరూ అందర్నీ గౌరవిస్తారు. ఈ దేశం యొక్క గొప్పతనం అది. దానం ఇస్తున్నప్పుడు నమస్కారం పెట్టి దానం చేస్తారు. అంతేగాని లేనివారు కదా అని నిర్లక్ష్యంగా ఇవ్వరు. ఈ దేశంలో అందరూ మహనీయులే. అలా అని అందరికీ అన్నీ ఉచితం కాకుండా ఉచితమైన వారికి, అంటే పాత్రులకి, అర్హులకి దానం ఇవ్వడం ప్రధానం.

అందుకని శంకరాచార్యులవారి జయంతి సంకల్పంగా మనం తీసుకోవాలి. 'సంగచ్ఛధ్వం సంవదధ్వం సంవో మనాంసి జానతామ్ సమానీవ ఆకూతిః సమానా హృదయాని వః' – ఈ దేశం సమైక్యంగా ఉండాలని మనందరం కృషి చేయాలి. శంకరాచార్యులవారి ఉపదేశాన్ని మనం సరిగ్గా అర్థం చేసుకొని ఏది ఎప్పుడు ముఖ్యంగా చేయాలో అలా చేయాలి. అన్నీ ఒకేసారి చెయ్యడం కష్టం. మన దేశ సమైక్యత కోసం ఇప్పుడు ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. వెనకబడిన ప్రదేశాలలో అక్కడక్కడ వికాస పథకాలు జరుగుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో బాగా డెవలప్మెంట్ జరుగుతోంది. కాశ్మీరులో అనేక మంచి విషయాలు జరుగుతున్నాయి. అది కేంద్ర, రాష్ట్ర, పంచాయతీ ఏదైనా కావచ్చు ఎక్కడ మంచి ఆలోచనలు ఉన్నాయో అక్కడ మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. 'లోచనం – ఆలోచనం' – లోచనం కోసం కంటి ఆస్పత్రులు ఏర్పడుతున్నాయి. ఆలోచనం కోసం పాఠశాలలు, వేద పాఠశాలలు, శాస్త్ర పాఠశాలలు సమృద్ధిగా ఉన్నాయి. 'లోచనం కోసం నేత్రాలయాలు, ఆలోచనం కోసం వేదపాఠశాలలు' అందుబాటులో వున్నాయి. మనసా వాచా కర్మణా అనేక మంది పనిచేస్తున్నారు. ఈ దేశానికి నాన్ పొలిటికల్ లీడర్‌షిప్





అవసరం. పొలిటికల్ లీడర్‌షిప్ భూములని ఆస్తులని చూసుకోవాలి. మన దేశం యొక్క ఆత్మాభిమానం, ఆత్మనిర్భరత నాన్ పొలిటికల్ లీడర్‌షిప్ చూసుకోవాలి. అలా చూసుకోవడానికి ప్రభుత్వం ప్రతి చోటా అన్ని లెవెల్స్‌లో మంచిగా ఉండాలి.

రాజు ప్రజలని సొంత పిల్లలలాగా చూసుకున్నారు అని రఘువంశంలో చెపుతారు. 'ప్రజానాం వినయాదానాత్ రక్షణాత్ భరణాదపి స పితా పితరస్తాసాం కేవలం జన్మహేతవః' అంటే ప్రజలని అప్పట్లో రాజులు మంచిగా చూసుకునేవారు. అలా ప్రజలని మంచిగా చూసుకోవటం ప్రభుత్వం అవసరం. ఆ కాలంలో గోపురాలు కట్టారు, చెరువులు తవ్వించారు. పూర్త ధర్మం ఇష్ట ధర్మం రెండూ చేశారు. కనుక భూలోకం స్వర్గలోకం లాగా అయిందని చెప్తారు. ధర్మాన్ని ఆచరిస్తే భూలోకంలో సుఖం, శాంతి లభిస్తుంది. దేవతల అనుగ్రహం వలన అది సాధ్యమే. ధర్మమూలమే మన సుఖానికి కారణం. దీనికి ఉదాహరణగా నల మహారాజు గురించి చెప్పారు. అందుకని చరిత్రని ప్రజలకు పరిచయం చేయాలి. 'నేనెవ్వరు' అనే దానిని తెలుసుకోవాలని రమణమహర్షిగారు చెప్పారు. ముందు 'మనం ఎవ్వరు' అనేది తెలుసుకుంటే 'నేనెవరు' అనేది మనం తరవాత తెలుసుకోవచ్చు. మనం ఎవ్వరు అనేదానికి స్కెచ్ ముందు తయారు చెయ్యాలి. డిటైల్డ్ డ్రాయింగ్ తరువాత. ఇది ధర్మము, సమాజము, వ్యక్తి, సంప్రదాయం, దేవాలయాలు, శాస్త్రం, భాష, భోజనం, వేషము, భాజనం – ఇవన్నీ తెలుసుకోవాలి.

మందిరాల నిర్మాణం జరిగింది. గుణ మందిరాల నిర్మాణం చెయ్యాలి, సమాజ నిర్మాణం చెయ్యాలి. దానికోసం అనేక సంస్థలు అక్కడక్కడ భారత దేశంలో మంచిగా పనిచేస్తున్నాయి. వారికి వున్న అవకాశాన్ని, సమయం, సౌకర్యం బట్టి వారు చేస్తుంటారు. ఈ దేశం యొక్క వికాసం అనేది ధర్మానికి చెందిన వికాసం. మన దేశం బాగుంటే అన్ని దేశాలు బాగుంటాయి. సంస్కృతి, సదాచార, సభ్యతకు మాతృభూమి భారతదేశం. 'ఏతత్ దేశ ప్రసూతస్య సకాశాత్ అగ్రజన్మనః స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వ మానవాః'. భాష, రంగుల భేదం లేకుండా అందరికీ మంచి కలిగించే దేశం భారతదేశం. అందుకని దేశాన్ని, కోశాన్ని బాగా చూసుకోవాలి. ఎంటర్‌టైన్మెంట్ రంగంలో కూడా మనం మంచిని ప్రోత్సహించాలి. భారతదేశం యొక్క ఎంటర్‌టైన్మెంట్ అనేది కూడా ధర్మానికి అనుకూలంగా, ప్రోద్బలంగా వుంటుంది కానీ విరుద్ధంగా ఉండదు. ఇక్కడ మాటలు, అక్షరాలు ధర్మంగా వుంటాయి. అది భారతదేశం యొక్క వైశిష్ట్యత వ్యక్తిత్వం.

స్వయం నియంత్రణ అనేది ముఖ్యం. మన ప్రవర్తనకు సీమ అవసరం. మనం ఆత్మ నియంత్రణతో, ఆత్మ విశ్వాసంతో పాటు, పరస్పర విశ్వాసంతో మెలగాలి. దాంపత్య జీవితం అనేది మనదేశంలో ఒక ఇన్స్టిట్యూషన్. స్కూల్ పెద్ద కాలేజీ లాగా కుటుంబం కూడా భారత దేశంలో ఒక ఇన్స్టిట్యూషన్. కుటుంబంలో మానేజ్మెంట్, కోఆపరేషన్, కోఎగ్జిస్టెన్స్, సర్వీస్, ఓపిక, క్షమ, క్షమత ఇవన్నీ వున్నాయి. అందుకని చిన్నస్థాయి మైక్రో చారిటీ నుండీ అన్నీ బావుండాలి. స్పేర్ పార్ట్స్ బాగుంటే మెయిన్ ఇంజిన్ కూడా బావుంటుంది.. అందుకని పెద్ద బిల్డింగ్స్, గుళ్ళు, గోపురాలు ఎన్ని కట్టినా ఫామిలీ వాల్యూస్ మంచిగా వుండాలి. ప్రేమ, అనురాగం, శ్రద్ధా, స్నేహం, విశ్వాసం ఇవన్నీ కుటుంబ విలువలు. ఆత్మగుణంతో కూడిన ఈ మంచి లైఫ్ స్టైల్‌ని కాపాడాలి. అదే భారతీయ దర్శనం అనేది. దాని కోసం మనం అన్ని భాషలను వాడుకోవాలి. ఒక్క సంస్కృత భాష చెప్పామని ప్రాదేశిక భాషలు ముఖ్యం కాదని కాదు. భాగవతం ఇత్యాది గ్రంథాలు తెలుగులో బాగా వ్రాశారు. ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే. మరాఠీ భాషలో ఎన్నో తత్వాలు వున్నాయి. ప్రబంధం తమిళ్‌లో వుంది. దాస కీర్తనలు కన్నడలో, మలయాళంలో కూడా వున్నాయి. మీరాబాయివి హిందీలో వున్నాయి. అలా అనేక భాషల్లో కూడా మన సంస్కృతి యొక్క గొప్ప తత్వాన్ని లలితమైన

రీతిలో చెప్పారు. సుస్వరంతో పాడేటట్లు చేశారు. అంతేకాదు గొప్ప గొప్ప తత్త్వాలు పాడుతూ వ్యవసాయం కూడా చేసేవారు. దీక్షితార్, శ్యామశాస్త్రులవారి కృతి పదాలను నేర్చుకోవాలి. వాటితో ఉత్తేజం, ఉత్సాహం వస్తుంది. దీని కంటే గొప్ప ఏముంది? 'స్త్రీ బాల వృద్ధ బుధ పామర నిర్విశేషం' వేదాంతం అనే విత్తనాన్ని వేసి భక్తి అనే ఈ గొప్ప విషయాన్ని శంకరాచార్యులవారు 32ఏళ్ళ వయస్సులోపల ఈ దేశంలో స్థాపితం చేశారు. ఆ తత్త్వానికి చెందిన వారమనే ఒక విశ్వాసంతో, మన జీవితమనేది గౌరవంగా భావించాలి.

శంకరాచార్య తత్త్వం అనేది అందరినీ కలుపుకునే తత్త్వం. మేమే మా వరకే అని కాకుండా అందరినీ కలుపుకునే తత్త్వం. ముందు శంకరాచార్యతత్త్వం ఆ పిదపే మనం అందరం. మహాస్వామివారు ముందు అందరికీ తీర్థ ప్రసాదాలు పెట్టించి తరువాత భిక్ష చేసేవారు. శంకరాచార్యతత్త్వంలో ముందు 'మనం' తర్వాతే 'నేను' వుంటుంది. 'ఉదారచరితానాం తు వసుధైవ కుటుంబకం'. ఈ విషయం కార్యరూపంలో రావటానికి అందరూ కూడా బాధ్యతలని తీసుకోవాలి.




వేదపండితులు పదిమందికి సంధ్యావందనము, నమకం చమకం నేర్పాలి. ఒక్కొక్కరూ ఒక్కొక్క సేవని బాధ్యతగా తీసుకోవాలి. అందుకే కొన్ని కోర్సెస్ చేయమని చెపుతున్నాము. చారిటీ మానేజ్మెంట్ కోర్స్. దేవాలయాలు, గోశాలలు, ప్రవచనాలు ఏర్పాటు చెయ్యటం, శాస్త్రం ఏమి చెపుతోంది, చట్టాలు ఏమి చెపుతున్నాయి? ఇలాంటివి కూడా వాళ్ళకి నేర్పిస్తున్నాము. విజ్ఞానంతో ప్రతిభ కలిగిన వాలంటీర్స్ ను మనం తయారు చేయాలి. 'విజ్ఞానం యజ్ఞం తనుతే' శంకరాచార్యులతత్త్వం లాంటి గొప్ప విషయాన్ని మనం అందించాలంటే ఒక వ్యక్తితో సాధ్యం కాదు. నిరంతర ప్రయత్నం కావాలి. సుదీర్ఘ ప్రయత్నం కూడా కావాలి. అందరినీ కలుపుకునే విషయం శంకరాచార్యులవారు భాష్యంలో చెప్పినట్టు మీరు ఇంకొకరు పూర్తిగా కలవక పోవచ్చు, మీ ఆలోచనలూ పూర్తిగా కలవకపోవచ్చు, కానీ ఎంత మాత్రము సాధ్యమౌతుందో అంత వరకైనా మీరు కలిసి పనిచేయడానికి ప్రయత్నం చేయండి. 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే' అన్నట్లుగా ఏ విషయంలో మీకు విరుద్ధంగా లేదో మీరు అక్కడ జాయింట్ వెంచర్ చేయండి. వైష్ణవం కావచ్చు. శైవం కావచ్చు. ఇంకా ఏమైనా కావచ్చు. అనేక మార్గాలున్నా సన్మార్గం ఇప్పుడు అవసరం. ఎన్ని మార్గాలున్నా ఆస్తిక్యాన్ని కాపాడాలి. 1960లో ఇతర నమ్మకానికి చెందిన ప్రముఖ వ్యక్తి భారతదేశానికి వచ్చారు. ఐరోపా నుండి వచ్చిన వ్యక్తి. ఆయనను చాలామంది అనుసరిస్తారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వున్నారని ఆయన వచ్చినపుడు కొన్ని సంఘాలవారు నల్లజెండా చూపిద్దామని అనుకున్నారు. అప్పుడు మహాస్వామివారు సందేశం ఇచ్చారు. "ఆయనకి మనము స్వాగతం పలుకుదాం. ఇప్పుడు నాస్తిక వాదం బాహుళ్యంగా వుంది. ఆయన కూడా ఇతర మతానికి చెందిన ఆస్తికుడే కాదా, ఆస్తిక్యం ముఖ్యం. మనుషులు మాత్రమే కాకుండా భగవంతుడు కూడా వున్నాడు అనే తత్త్వం భారతదేశంలో ముఖ్యమైనది. మీరు చూపిద్దామనుకున్న నల్లజెండాలకు బదులుగా మనం మన ధర్మంలో నిలబడి ఏమి చెయ్యాలనుకున్నామో అది ప్రదర్శనం చేద్దాం. మనం మారకుండా, స్వధర్మం నుండి మనం దూరంగా వెళ్లకుండా, వేదబాహ్యమైన దారికి వెళ్లకుండా, తరతరాలుగా ఏ నమ్మకాన్ని పోషిస్తున్నావో, ఆచరిస్తున్నామో ఆ ధర్మంలోనే నిలబడి మన అభిప్రాయాన్ని ప్రకటనం చేద్దాం" అని చెప్పారు. సనాతన అద్వైత శంకరాచార్య తత్త్వమనేది అందరినీ దగ్గరకు తీసుకునేది. దూరం చేసేది కాదు. అంత గొప్ప అద్వైత తత్త్వాన్ని మనం గౌరవించాలి.

మనం వినాయక చవితి, రామనవమి, అనేక ఉత్సవాలు,

ఉపాకర్మలు చేస్తున్నాము. 'ఉత్సృష్టా వై వేదాః స్వీకృతా వై వేదాః' అనే విధంగా మనం వేదాలని శాస్త్రాలని స్వీకరించి పాటిస్తాము, గౌరవిస్తాము, పరిపాలన చేస్తాము, విస్తరింప చేస్తాము అనే సంకల్పంతో భగవత్పాదీయ శంకరజయంతి జననోత్సవ సందర్భంలో అందరూ కూడా మంచిగా వుండాలి. ఈ దేశంలో మన ధర్మం, సంస్కృతిని కాపాడుకోవాలి. వెయ్యి సంవత్సరాలు అనేక కష్ట నష్టాలు సంఘర్షణలు ఎదుర్కొని స్వతంత్రం తెచ్చుకున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాల నుండి లౌకికమైన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి మనం ఖర్చు పెట్టాము. భవనాలు, మంచి వసతి, మంచి నీరు వీటి కోసం ప్రయత్నం చేశాం. ఇప్పుడు మనం ఆలోచించాల్సింది భారతదేశంలో ధర్మాన్ని కాపాడుకోవటం ఎలా? భూమిని కొంతవరకు కాపాడు కున్నాము. ధర్మం, సంస్కృతి, ప్రేమ, సదాచారం, స్నేహం, వేదం, శాస్త్రం పెంపొందించుకోవాలి. ఏ ఉద్దేశ్యం కోసం శంకరాచార్యులవారు ఇంత పరిశ్రమ చేసి సాధన చేసారో, దానిని మనం దృష్టిలో పెట్టుకొని, గుర్తించి, గౌరవించి ఆ ఉద్దేశ్యాన్ని ఆచరించటానికి యథాశక్తి ప్రయత్నం చేయాలి. 'స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్' నిర్భయంగా మనం వుండడానికి వారి యొక్క అభయ హస్తం మనకు రక్షగా వుండాలని ప్రార్థన చేద్దాం.

**హర హర శంకర జయ జయ శంకర**



# విజయయాత్ర - గంగలకుర్రు

**కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి పురాతన క్షేత్రాల సందర్శన, ముక్కామలలో భూమి పూజ మరియు గంగలకుర్రు గ్రామంలోని నివాస స్థలాల సందర్శన విశేషాలు.**





**12/12/2022** నాడు స్వామివారు త్రికాల పూజ అనంతరం కోటిపల్లి సోమేశ్వరస్వామి ఆలయాన్ని, అయినవల్లి వినాయకస్వామి గుడిని, ముక్తేశ్వరం ముక్తేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారు సందర్శించిన ఈ ఆలయాలన్నీ చాలా ప్రాచీనమైనవి. ఆధ్యాత్మికంగా, సంస్కృతి పరంగా గోదావరి ప్రాంత నాగరికతకు చిహ్నంగా వున్నాయి.



ముక్కామల గ్రామంలో కామాక్షి అమ్మవారి గుడికోసం భూమిపూజ చేసారు.





గంగలకుర్రు తిరిగి వచ్చిన పిమ్మట ఆ గ్రామంలోని ప్రతి నివాసప్రాంతాన్ని దర్శించారు. కోటిపల్లి గ్రామం చేరుకోవడానికి గోదావరి నదిని పడవల సహాయంతో దాటాలి. స్వామివారు శిష్యగణముతో, తమ వాహనంతో సహా పెద్ద పడవలలో అక్కడి గుడికి చేరుకున్నారు. ఆ ప్రాంతానికి చెందిన ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ వేణుగోపాల్ గారు స్వామివారిని ఘనంగా స్వాగతించారు.





దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు స్వామివారిని ఆలయ సంప్రదాయాలతో భక్తి పూర్వకంగా స్వాగతించారు, ప్రత్యేక పూజలు జరిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఆ ప్రాంతమంతా సాయంకాలం స్వామివారి పలకరింపులతో మనోహరంగా గడిచింది. మధ్యాహ్నం 3 గంటలకు మొదలిడిన ఈ కార్యక్రమాలన్నీ రాత్రి 11 గంటలకు ముగిశాయి.

**శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారి దివ్య ఆరాధన డిసెంబర్ 20న వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారు గోదావరి లో స్నానమాచరించి మహా స్వామివారి ఊరేగింపును ఆరాధన పూజలను మహోత్సవాన్ని నిర్వహించారు.**











# నదులను రక్షించుకోవడం మన బాధ్యతే..

## శ్రీశ్రీశ్రీ శంకరవిజయేంద్రసరస్వతీ స్వామివారు

**అంబాజీపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** నదులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జీవనదులలో ఒకటిగా పేరుగాంచిన గోదావరి ఎంతో పరమ పవిత్ర మైనదని, దానిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు అన్నారు. గోదావరి నదీ పాయలలో ఒకటైన వైనతేయ నదీ పరివాహక ప్రాంతమైన తొండవరం గ్రామాన్ని స్వామివారు మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరినదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరదేశ సంపూర్ణయాత్రలో భాగంగా వారణాసి వెళ్ళిన ప్రతీ ఒక్కరూ అక్కడ ఉత్తర వాహినిగా ప్రవహించే గంగానది నుండి జలాన్ని తీసుకుని వచ్చి రాజమహేంద్రవరం గోదావరినదీ జలంతో కలిపితేనే తీర్థయాత్రకు ఫలితం వస్తుందని స్వామివారు వివరించారు. మునులలో ఎంతో శక్తివంతమైన అగస్త్యుడు తొండవరానికి వైనతేయ నదీపాయను అంతర్భాగంగా తీసుకొని వచ్చారన్నారు. ఈ గోదావరినదిలో కాలలతో సంబంధం లేకుండా ఆదివారం స్నానం ఆచరిస్తే ఎన్నో రెట్ల పుణ్యఫలం దక్కుతుందన్నారు. అంతకుముందు వైనతేయ గోదావరినదికి స్వామివారు ప్రత్యేకపూజలు, హారతులు నిర్వహించారు. అక్కడే ఉన్న గోదావరిమాతకు పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న శ్రీఉమాతొండేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమలాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.వి.ఎస్.ఎస్.మూర్తి,శారదా దంపతులు స్వామివారికి ప్రాదపూజ చేశారు. గ్రామానికి చెందిన వేదపండితులు ఆకెళ్ళ మేఘనాథ్‌గారి స్వగృహానికి స్వామివారు విచ్చేయడంతో మేఘనాథ్‌గారి దంపతులు పాదపూజలు చేశారు. మేఘనాథ్‌గారు మాట్లాడుతూ తాను నిర్మించిన స్వగృహంలో గతంలో ఆప్తవాజపేయ యజ్ఞం నిర్వహించామనీ, అటువంటి ప్రదేశానికి స్వామివారు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

## నదులను రక్షించుకోవడం మన బాధ్యతే..

## శంకర విజయేంద్ర సరస్వతి..



అంబాజీపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త : నదులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,జీవ నదులలో ఒకటిగా పేరుగాంచిన గోదావరి ఎంతో పరమ పవిత్రమైనదని దానిని సంరక్షించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. గోదావరి నదీ పాయలలో ఒకటైన వైనతేయ నదీ పరివాహక ప్రాంతమైన తొండవరం గ్రామాన్ని స్వామీజీ మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరదేశ సంపూర్ణ యాత్రలలో భాగంగా వారణాసి వెళ్లిన ప్రతీ ఒక్కరూ అక్కడ ఉత్తర వాహిణిగా ప్రవహించే గంగా నది నుండి జలాన్ని తీసుకుని వచ్చి రాజమహేంద్రవరం గోదావరి నదీ జలం నీటితో కలిపితేనే తీర్ధ యాత్రకు ఫలితం వస్తుందని స్వామిజీ వివరించారు. మునులలో ఎంతో శక్తి వంతమైన అగస్యుడు తొండవరానికి వైనతేయ నదీపాయను అంతర్భాంగా తీసుకుని వచ్చారన్నారు. ఈ గోదావరి నదిలో కాలాలతో సంబంధం లేకుండా ఆదివారం స్నానం ఆచరిస్తే ఎన్నో రెట్ల పుణ్యఫలం దక్కుతుందన్నారు. అంతకుముందు వైనతేయ గోదావరి నదికి స్వామీజీ ప్రత్యేక పూజలు, హరతులు నిర్వహించారు. అక్కడే ఉన్న గోదావరి మాతకు పూజలు చేశారు. అనంతరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమాతొండేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమలాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వివిఎస్ఎస్.మూర్తి, శారదా దంపతులు స్వామీణికి పాద పూజ చేశారు. గ్రామానికి చెందిన వేద పండితులు ఆకెళ్ల మేఘనాథ్ స్వగృహానికి స్వామి విచ్చేయడంతో మేఘనాథ్ దంపతులు పూజలు చేశారు. మేఘనాథ్ మాట్లాడుతూ తాను నిర్మించిన గృహ ప్రదేశంలో గతంలో ఆప్తవాజపేయ నిర్వహించాని,అటువంటి ప్రదేశానికి స్వామీజీ రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నన్నారు.

# జీవనది.. గోదావరి ఎంతో పవిత్రమైనది

**అంబాజీపేట, ప్రభాన్యూస్:** జీవనదులలో ఒకటిగా పేరుగాంచిన గోదావరి ఎంతో పరమపవిత్రమైనదనీ, దాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరవిజయేంద్ర సరస్వతీస్వామివారు అన్నారు. మండలంలోని తొండవరంలో ప్రవహిస్తున్న గోదావరినదీ పాయల్లో ఒకటైన వైనతేయ గోదావరినదీ పాయను మంగళవారం రాత్రి స్వామివారు సందర్శించి గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ ఉత్తరదేశ సంపూర్ణయాత్రలో భాగంగా వారణాసి వెళ్ళిన ప్రతి ఒక్కరూ అక్కడ ఉత్తరవాహినిగా ప్రవహించే గంగానది నుండి జలాన్ని తీసుకువచ్చి రాజమహేంద్రవరంలోని గోదావరినదీ జలాలలో కలిపితేనే తీర్థయాత్రకు ఫలితం వస్తుందని స్వామివారు వివరించారు. మునులలో ఎంతో శక్తివంతుడైన అగస్త్యుడు తొండవరానికి వైనతేయ నదీపాయను అంతర్భాగంగా తీసుకువచ్చారన్నారు. ఈ గోదావరినదీపాయలలో కాలాలతో సంబంధం లేకుండా ఆదివారం స్నానం ఆచరిస్తే ఎన్నో రెట్లు పుణ్యఫలం దక్కుతుందన్నారు. అంతకుముందు వైనతేయ గోదావరినదికి స్వామివారు ప్రత్యేకపూజలు, హారతులు నిర్వహించారు. అక్కడే ఉన్న గోదవరిమాతకు పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న శ్రీఉమాతొండేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమలాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.వి.ఎస్.ఎస్.మూర్తి,శారదా దంపతులు స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారికి పాదపూజ నిర్వహించారు. తొలుత గ్రామానికి చెందిన ప్రముఖ వేదపండితులు ఆకెళ్ళ మేఘనాథ్‌గారి స్వగృహానికి విచ్చేయడంతో మేఘనాథ్‌గారి దంపతులు స్వామివారికి పాదపూజ చేసారు. మేఘనాథ్‌గారు మాట్లాడుతూ తాను నిర్మించిన ఈ గృహంలో గతంలో ఆప్తవాజపేయ యాగం నిర్వహించామనీ, అటువంటి ప్రదేశానికి స్వామివారు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాననీ అన్నారు.



జీవనది.. గోదావరి ఎంతో పవిత్రమైనది

శంకరవిజయేంద్రసరస్వతిస్వామీజీ

అంబాజీపేట, ప్రభన్యూస్: జీవనదులలో ఒకటిగా పేరుగాంచిన గోదావరి ఎంతో పరమపవిత్రమైందని దాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరవిజయేంద్రసరస్వతీ స్వామీజీ అన్నారు. మండలంలోని తొండవరంలో ప్రవహిస్తున్న గోదావరి నది పాయల్లో ఒకటైన వైనతేయ గోదావరి నదీపాయను మంగళవారం రాత్రి స్వామీజీ సందర్శించి గోదావరి నదికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఉత్తరదేశ సంపూర్ణ యాత్రల్లో భాగంగా వారణాసి వెళ్ళిన ప్రతీఒక్కరూ అక్కడ ఉత్తరవాహినిగా ప్రవహించే గంగానది నుండి జలాన్ని తీసుకొచ్చి రాజమహేంద్రవరం గోదావరి నదీజలాలతో కలిపితేనే తీర్థయాత్రకు ఫలితం వస్తుందని స్వామీజీ వివరించారు. మునులలో ఎంతో శక్తివంతమైన అగస్త్యుడు తొండవరానికి వైనతేయ నదీపాయను అంతర్భాగంగా తీసుకువచ్చారన్నారు. ఈ గోదావరి నదీపాయలో కాలాలతో సంబంధం లేకుండా ఆదివారం స్నానం ఆచరిస్తే ఎన్నో రెట్లు పుణ్యఫలం దక్కుతుందన్నారు. అంతకుముందు వైనతేయ గోదావరి నదికి స్వామీజీ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అక్కడే ఉన్న గోదావరి మాతకు పూజలు చేసారు. అనంతరం గ్రామంలో వేంచేసియున్న వ్యాసభగవానుడు, వినాయకుడు స్వయంగా ప్రతిష్ఠించిన శ్రీఉమాతొండేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమలాపురానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వివిఎస్ఎస్. మూర్తి, శారదా దంపతులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి పాదపూజ నిర్వహించారు. తొలుత గ్రామానికి చెందిన ప్రముఖ వేదపండితులు ఆకెళ్ళ మేఘనాథ్ స్వగృహానికి స్వామి విచ్చేయడంతో మేఘనాథ్ దంపతులు స్వామీజీకి పాదపూజ చేసారు. ఈ మేఘనాథ్ మాట్లాడుతూ తాను నిర్మించిన గృహ ప్రదేశంలో గతంలో ఆప్తవాజపేయ యాగం నిర్వహించారని అటువంటి ప్రదేశానికి స్వామీజీ రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# పంటుపై ప్రయాణం.. ప్రకృతి రమణీయం

**అంబాజీపేట, ప్రభాన్యూస్:** కోనసీమలో ఎటుచూసినా పచ్చని వాతావరణం.. జీవనదిలా ప్రవహించే గోదావరిలో పంటుపై ప్రయాణిస్తూ ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరవిజయేంద్ర సరస్వతీ స్వామివారు. మండలంలోని గంగలకుర్రుకు చెందిన జయంతి భాస్కర సుబ్రహ్మణ్యంగారి స్వగృహానికి విచ్చేసిన శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు కోటిపల్లిలోని శివాలయాన్ని సందర్శించేందుకు సోమవారం సాయంత్రం గోదావరిరేవు నుండి పంటుపై ప్రయాణించి ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు. అనంతరం కోటిపల్లి చేరుకుని శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తిరుగు ప్రయాణంలో అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

స్వామివారి ఆశీస్సులు పొందిన మంత్రి చెల్లుబోయిన: రాష్ట్ర సమాచార, బీసీ సంక్షేమ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ జగద్గురు శ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారితో కలిసి పంటుపై ప్రయాణం చేశారు.

పంటుపై ప్రయాణం.. ప్రకృతి రమణీయం



**అంబాజీపేట, ప్రభన్యూస్:** కోనసీమలో ఎటుచూసినా పచ్చని వాతావరణం.. జీవనదిలా ప్రవహించే గోదావరిలో పంటుపై ప్రయాణిస్తూ ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరవిజయేంద్రసరస్వతి స్వామీజీ. మండలంలోని గంగలకుర్రుకు చెందిన జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం స్వగృహానికి విచ్చేసిన కంచికామకోటి పీఠాధిపతి కోటిపల్లిలోని శివాలయాన్ని సందర్శించేందుకు సోమవారం సాయంత్రం గోదావరిరేవు నుండి పంటుపై ప్రయాణించి ప్రకృతి రమణీయతను ఆస్వాదించారు. అనంతరం కోటిపల్లి చేరుకుని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుగు ప్రయాణంలో అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**స్వామీజీ ఆశీస్సులు పొందిన మంత్రి చెల్లుబోయిన..:** రాష్ట్ర సమాచార, బీసీ సంక్షేమ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణు గోపాలకృష్ణ కంచి స్వామీజీ జగద్గురు శంకరవిజయేంద్రసరస్వతి ఆశీస్సులు పొందారు. స్వామీజీతో కలిసి పంటుపై ప్రయాణం చేసారు.

---

# రాముడు.. ఆదర్శప్రాయుడు

**అంబాజీపేట, ప్రభాన్యూస్:** సత్య, పితృవాక్య పరాయణుడు, ఒకబాణము, ఒకపత్ని వ్రతము కలవాడు, ధర్మపాలన అందించినవాడు త్రేతాయుగపు శ్రీరామచంద్రుడునీ, సకల గుణాభిరాముడని ప్రపంచానికి ఆదర్శప్రాయుడని శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు ఉద్బోధించారు. మండలంలోని గంగలకుర్రులో జయంతి భాస్కర సుబ్రహ్మణ్యగారి స్వహ్రుహంలో విడిదిచేసి స్వామివారు సోమవారం రాత్రి పెదగరువు, సిద్ధార్థనగర్ లలో ఉన్న రామాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశం వెళ్ళినప్పటికీ రామాలయం ఉంటుందని అలాగే భారతదేశంలోని ఏ చిన్ని పల్లెటూరుకు వెళ్ళినా రామాలయం కనబడుతుందన్నారు. ఇందుకు కారణం రాముని యొక్క సత్యశీలత, పితృవాక్యపరిపాలన, ఒకటే పత్ని, ఒకటే బాణమని భక్తులకు వివరించారు. ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పేర్కొన్నారు.

రాముడు...ఆదర్శప్రాయుడు

**అంబాజీపేట, ప్రభ న్యూస్ :** సత్య, పితృవాక్య పరాయణుడు, ఒకటే బాణం, ఒకటే పత్ని, ధర్మపాలన అందించిన త్రేతాయుగం నాటి శ్రీరామచంద్రుడు సకల గుణాభిరాముడని ప్రపంచానికే ఆదర్శప్రాయుడని కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరవిజయేంద్రసరస్వతీ స్వామీజీ ఉద్బోధించారు. మండలంలోని గంగలకుర్రులో జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం స్వగృహంలో బసచేసిన స్వామీజీ సోమవారం రాత్రి పెదగరువు, సిద్ధార్థనగర్‌లలో ఉన్న రామాలయాలను సందర్శించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశం వెళ్ళినప్పటికీ రామాలయం ఉంటుందని అలాగే భారతదేశంలోని చిన్న పల్లెటూరుకు వెళ్ళినా రామాలయం కనబడుతుందన్నారు. ఇందుకు కారణం రాముని యొక్క సత్యశీలత, పితృవాక్య పరిపాలన, ఒకటే పత్ని, ఒకటే బాణమని భక్తులకు వివరించారు. ఆయన సూచించిన మార్గంలో ప్రతీఒక్కరూ నడవాలని పేర్కొన్నారు.

# కుంకుమ పూజలు మహిళల సౌభాగ్యానికి చిహ్నాలు

**అంబాజీపేట, ప్రభాన్యూస్:** మార్గశిరమాసంలో మహపంచమి రోజున అమ్మవారికి మహిళలు నిర్వహించిన కుంకుమ పూజలవల్ల వారి సౌభాగ్యం మరింతగా పెరుగుతుందని శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్రసరస్వతీ స్వామివారు అన్నారు. గంగలకుర్రులో జయంతి భాస్కర సుబ్రహ్మణ్యంగారి స్వగృహం వద్ద మంగళవారం స్వామివారి పర్యవేక్షణలో కర్రా సోమసుందరశర్మగారి (దత్తు) బ్రహ్మత్వంలో ఆకెళ్ళ రాజబాబు, గోవిందవఝ్ఝల నాగేంద్రగార్లు మహిళలచే కుంకుమపూజలు నిర్వహింపచేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది మహిళలు సువాసిని పూజలు నిర్వహించి లలితా సహస్రనామ పారాయణ గావించారు. అనంతరం స్వామివారు మాట్లాడుతూ మహాత్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వరస్వామికి మంగళవారం ఎంతో ప్రీతికరమైనదనీ, మహిళలు నిర్వహించిన కుంకుమ పూజల వల్ల వారి కుటుంబాలకే కాక లోకక్షేమానికి ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం గారు, ఉషారాణి దంపతుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మహిళలకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జయంతి నీలకంఠం దంపతులు, ఆకెళ్ళ సూరిబాబు, పుల్లెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజలు మహిళల సౌభాగ్యానికి చిహ్నాలు



**అంబాజీపేట, ప్రభ న్యూస్ :** మార్గశిర మాసంలో మహాపంచమి రోజున అమ్మవారికి మహిళలు నిర్వహించిన కుంకుమ పూజలవల్ల వారి సౌభాగ్యం మరింతగా పెరుగుతుందని కంచికామకోటి పీఠాధిపతులు సద్గురు శంకరవిజయేంద్రసరస్వతి అన్నారు. గంగలకుర్రులో జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం స్వగృహంవద్ద మంగళవారం విజయేంద్ర సరస్వతిస్వామీజీ పర్యవేక్షణలో కర్రా సోమసుందరశర్మ(దత్తు) బ్రహ్మత్వంలో ఆకెళ్ళ రాజబాబు, గోవిందవఝ్ఝుల నాగేంద్రలు మహిళలచే కుంకుమ పూజలు నిర్వహింపజేసారు. ఈసందర్భంగా సుమారు 200మంది మహిళలు సువాసిని పూజలు నిర్వహించి లలిత సహస్ర పారాయణ గావించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ మహాత్రిపురసుందరి సమేత చంద్రమౌళేశ్వరస్వామికి మంగళవారం ఎంతో ప్రీతికరమైందని మహిళలు నిర్వహించిన కుంకుమపూజలవల్ల వారి కుటుంబాలకే కాక లోకక్షేమానికి ఉపయోగపడతాయని ఉద్బోధించారు. అనంతరం జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం ఉషారాణి దంపతులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్ధులకు పుస్తకాలు, పెన్నులు, మహిళలకు తీర్థప్రసాదాలు అందజేసారు. కార్యక్రమంలో జయంతి నీలకంఠం దంపతులు, ఆకెళ్ళ సూరిబాబు, పుల్లెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉట్టంకిత విద్యారణ్య ట్రస్ట్



తరతరాలుగా శిలాఫలకాల మీద, రాగి రేకుల మీద చెక్కి దాచిన సనాతన ధర్మ జ్ఞాన సంపదను, చరిత్రను పరిరక్షించే సంకల్పంతో మన వాస్తవ చరిత్రను ధ్రువీకరించే శాసనాలను పరిశోధించి మన చరిత్రను సంస్కృతిని నమోదు చేయించాలన్న తలంపుతో కంచి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారు ఏర్పాటు చేసినదే ఈ 'ఉట్టంకిత విద్యారణ్య ట్రస్ట్'.

'మన దేశ ప్రజల్ని తమను తాము మైమరచి పోయేటట్టుగా సంస్కృత భాష ప్రభావితం చేసిందని, సంస్కృత భాషా సాహిత్యం మన దేశానికి చెందినా దాని ఉపయోగం విశ్వమంతటికీ ఉంటుందని, సంస్కృత భాష మాధుర్యాన్ని ఆస్వాదించని వారు ఆదరించని వారు లోకంలో ఉండబోరని' Dr. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు తరచూ చెప్తూ ఉండేవారు. మహోన్నతమైన ఈ దేశ చరిత్రకు తరచు వలసకు వచ్చిన వారి వివిధ సంస్కృతుల సమన్వయ ప్రక్రియ వలన అవరోధాలు కలిగాయి. 4000 B.C., సంవత్సరాలకు ముందే మన దేశం ఉన్నతమైన అభివృద్ధి చెందిన నాగరికతతో విరాజిల్లింది. భిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ ఏకత్వంతో పరస్పర స్పర్ధ లేకుండా, స్వధర్మంలో ఉంటూ ఇతరులని గౌరవించే ప్రత్యేక గుర్తింపు మన దేశానికి ఎన్నటి నించో ఉంది.

వైవిధ్యములతో కూడి ప్రఖ్యాతి చెందిన మన దేశ గొప్ప వారసత్వ సంపదను మన పూర్వీకులు వివిధ రకాలుగా క్రమాను గతంగా పొందిపరచి వున్నారు. మన భారత దేశ చరిత్రను ఎక్కువగా శాసనాల రూపంలో రాళ్లమీద, రాగిరేకు పత్రాల మీద, బంకమట్టి పలకలమీద, నాణాల మీద, పాడైపోనట్టి ఇతర పదార్థాల మీద పొందుపరిచారు మన పూర్వీకులు. ఇవే మనకు నమ్మదగిన ఆధారాలు. కాలప్రవాహంలో చాలా శాసనాలు కనుమరుగైపోయాయి. మిగిలినవన్నీ పురాతన లిపి లేదా సంస్కృత, భాషలో వున్నాయి. సంస్కృత లిపిలో వున్న ఈ విలువైన శాసనాలను ముద్ర వేయించి, ఇతర భాషలలో కూడా అనువాదం చేయిస్తే భావితరాలకు కూడా ప్రమాణంగా వుంటుంది. మన సంస్కృతితో పాటు సంస్కృత భాషకు కూడా ఆదరణ, ప్రాచుర్యం లభిస్తుంది.

మన వేద శాస్త్ర విజ్ఞాన సంపదను, కాలాచార విలువలని సురక్షితంగా పదును పరచాలని శ్రీ మహాస్వామి వారు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆశించారు. ఆ బాధ్యతాయుతమైన పనిని ఉట్టంకిత విద్యారణ్య ట్రస్ట్ వారికి అప్పగించారు. శాస్త్రాలను ఒక ప్రణాళిక ప్రకారం సేకరణ, సంకలనము, కాలక్రమం ప్రకారం ఏర్పాటు చేయడం, నాగిరి సంస్కృత భాషలో పొందుపరిచి వ్యక్తపరచడంతో పాటు ఇంగ్లీషులో ముఖ్యమైన శాస్త్రాలను అనువదించడం లాంటి గొప్ప పనులను ఈ ట్రస్ట్ వారు చేపట్టారు. భారతదేశం జ్ఞానకోశంగా, అందరికీ సన్మార్గ బోధన అందింపచేయగల గొప్ప తపోనిధిగా ప్రపంచంలోనే గుర్తింపు పొందేట్టు శ్రీ మహాస్వామివారు ఈ ట్రస్ట్ చేసే పనుల ద్వారా నిరూపించారు.

శ్రీ మహాస్వామివారి ఆశీస్సులతో శ్రీ జయేంద్ర సరస్వతి స్వామి, శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వార్ల దిశానిర్దేశంతో ట్రస్ట్ వారు అమితమైన శ్రద్ధతో 4 వాల్యూమ్స్ ను ముద్రించారు, ప్రకాశింప చేశారు. ఇటీవలే 4వ వాల్యూంలోని –2వ భాగం (650 AD – 700AD), 3వ భాగం (600 AD – 700 AD), 5వ వాల్యూం లను విడుదల చేశారు. ట్రస్ట్ వారి ముద్రణాలను, స్కాన్ చెయ్యబడ్డ ఫలకాలను, రాగి రేకులను, ఇతర వివరాలను వారి వెబ్‌సైటులో పొందవచ్చు –

https://www.kanchimuttseva.org/uttankita/ *



# మూకపంచశతి ఆర్యాశతకం

- బాలాత్రిపురసుందరి చిర్రావూరి

**ఐశ్వర్యమిందుమౌళేః ఐకాత్మ్యప్రకృతి కాంచిమధ్యగతమ్ ।**
**ఐందవకిశోరశేఖరం ఐదంపర్యం చకాస్తి నిగమానామ్ ॥ 7 ॥**

**తాత్పర్యం:–** చంద్రశేఖరుడైన శివుని ఐశ్వర్యము, ప్రకృతిపురుష జ్ఞానహేతువు, చిన్ని చంద్రుని శిరోభూషణముగా ధరించియున్న, వేదములకు తాత్పర్యమైన ఆ తల్లి కాంచీనగరమధ్యమున ప్రకాశించుచున్నది.

**బాలమనోజ్ఞా:–** ఇక్కడ ఈశ్వరుడు, ఈశ్వరి ఇద్దరూ కూడా నెలవంకను ధరించి ఉండటమనే ఒకే విధమైన సాదృశ్యంతో వర్ణిస్తున్నారు. ఐశ్వర్యమ్, ఐక్యాత్మ్యప్రకృతి, ఐందవకిశోరం, ఐదంపర్యం ఈ విధంగా ఐం– కారమును పలుమార్లు చెప్పటం వలన ఆ తల్లి ముఖస్థానమున వాగ్భవబీజమును (శ్రీమద్వాభవకూటైక స్వరూపముఖపంకజా– లలితా సహస్రనామ స్తోత్రము) తెలుపుతోంది. అలాగే ప్రకృతిపురుషజ్ఞానము అనగా జీవాత్మల సంయోగము శిరస్థానమున ఉన్న కుండలినీతో సహస్రారదర్శనము వలననే కలుగుతుంది. శబ్దము ఈశ్వరుడైతే అర్థము పార్వతి. అందుకే వేదములకు తాత్పర్యమని అన్నారు. (వాగర్థావివసంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే . జగతఃపితరౌ వన్దే పార్వతీపరమేశ్వరౌ అని కాళిదాసు.)

**శ్రితకంపాసీమానం శిథిలితపరమశివధైర్యమహిమానం ।**
**కలయే పాటలిమానం కంచన కంచుకితభువనభూమానమ్ ॥ 8 ॥**

**తాత్పర్యము:–** కంపానదీతీరమును ఆశ్రయించినట్టి, పరమశివునిధైర్యమును శిథిలమొనర్చినదియు, భూమి మొదలైన చతుర్దశభువనాల వైశాల్యమును పొడుగు వస్త్రంగా ( లేదా రవికగా) ధరించినదియు, గులాబీరంగు వర్ణము కలిగిన ఆ తల్లిని ధ్యానించెదను.

**బాలమనోజ్ఞా:–** పరమశివుని ధైర్యాన్ని శిథిలం చేయటమంటే కొంచెము తగ్గించినది అని కూడా చెప్పుకోవచ్చు. 'స్థిరచిత్తోన్నతిర్యాతు తద్ధైర్యమితి కథ్యతే' –అని శబ్దకల్పద్రుమం. స్థిరచిత్తము కలవాడు ఈశ్వరుడు. కానీ పదునాలుగుభువనాలను (భూ, భువ, సువ, మహ, జన, తప, సత్య లోకాలు అనే ఏడు ఊర్ధ్వలోకాలు , అతల, వితల, సుతల, రసాతల, మహాతల, తలాతల, పాతాళములనే ఏడు అధోలోకాలు) తన వక్షోజములుగా వాటి వైశాల్యమనే కొలమానమును రవికగా ధరించినదియైన తనలో సగభాగమైన ఆ తల్లిని చూసేసరికి ఈయన ధైర్యము సన్నగిల్లిందట. అనగా తన నాయిక మీదకు మనసు మళ్లింది అని అర్థము. తనలో తను రమిస్తున్న జీవుడు ప్రకృతిని చూసి దానికి అధీనుడయ్యాడని కూడా చెప్పుకోవచ్చు. ఈశ్వర వర్ణము తెలుపైతే, అమ్మవారి వర్ణము నలుపు. ఈ రెంటి కలయికగా ఎరుపు, దానినుండి లేత ఎరుపుదనం కలిగాయి కాబట్టి ఆ వర్ణమును ధ్యానిస్తున్నానని చెప్పారు. అలాగే ఈ శ్లోకంలో వాగ్భవబీజాన్ని ధ్యానిస్తే ఇక్కడ కంచుకము వర్ణనము వలన కామరాజబీజధ్యానం కూడా అంతరార్థంగా ఉంది. (కంఠాధః కటిపర్యన్తమధ్యకూటస్వరూపిణి – లలితా సహస్రనామ స్తోత్రము)

SRI CHANDRAMOULEESWARAYA NAMAHA

# SRI KANCHI KAMAKOTI PEETAM CULTURAL CENTRE- NEW DELHI

Ayyappa Mandir Marg, Sec.1, RK PURAM, NEW DELHI



## ANNUAL CALENDAR 2023

of the Cultural Centre

was blessed by

Pujyashri Shankara Vijayendra Saraswathi Shankaracharya Swamiji

Copies of the calendar are available at




Sri Kanchi Kamakoti Peetam
Cultural Centre, RK Puram,
**New Delhi**

Sri Kanchi Kamakoti Peetam,
**Kanchipuram**

**Shrimatam camp**
As per yatra schedule of
Pujyashri Shankaracharya Swamiji
(Presently at **Vishakapatnam, Andhra**)

99726 11341 kanchimuttdelhi@gmail.com facebook.com/kanchimuttdelhi

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

॥श्रीगुरुभ्यो नमः॥
॥श्रीचन्द्रमौलीश्वराय नमः॥

||Sri Chandramouleeswaraya Namaha||

**SHRI KANCHI KAMAKOTI PEETAM**

**JAGADGURU SRI SHANKARACHARYA SWAMIGAL SHRIMATAM SAMSTHANAM**



# Visesha Pujas at Shrimatam in Jan. 2023

| | |
|---|---|
| 2nd Jan., Mon. | Vaikunta Ekadashi |
| 4th Jan., Wed. | Pradosha Puja |
| 6th Jan., Fri. | Aarudra Darshanam, Pournami Puja |
| 14th Jan., Sat. | Bhogi |
| 15th Jan., Sun. | Makara Sankranti- Pongal, Uttarayana Punyakalam |
| 16th Jan., Mon. | Maatu Pongal |
| 19th Jan., Thu. | Pradosha Puja |
| 25th Jan., Wed. | Vasanta Panchami |
| 28th Jan., Sat. | Ratha Saptami, Bheeshmashtami |
| Rathotsavams | 17th Jan.(Anusham), 19th Jan. (Moolam), 23rd Jan. (Avittam), 21st Jan.(Uthradam) |
| Shukravara Puja | 6th, 13th, 20th, 27th |

**Shrimatam camp** is presently at **Sri Shankara Matam, Dwaraka Nagar, VISHAKAPATNAM , Andhra Pradesh**

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

**SRI CHANDRAMOULEESWARAYA NAMAHA**



## SHRI KANCHI KAMAKOTI PEETAM
### JAGADGURU SHANKARACHARYA SWAMIGAL
### SHRIMATAM SAMSTHANAM

1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

**www.kamakoti.org**

**fb.me/srikamakoti**

**youtube.com/kanchimath**

**twitter.com/kanchimatham**

**instagram.com/kanchimutt**

**koo @kamakoti**

Koo

**www.kamakoti.tv**

**www.kanchimuttseva.org**

## ESEVA PORTAL

for Online Puja Bookings & Contributions

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA


కర్మ భక్తిజ్ఞాన మార్గప్రచ్రారేబద్ధకంకణం ।
అనుగ్రహ పద్రాతారం నమస్యే చిత్తశుద్ధయే ॥